క్లుప్తంగా

ఉక్కు రక్షణ కోసం బైక్‌యాత్ర



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నేత శ్రీనివాసరావు

మునగపాక : విశాఖ స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం చేపడుతున్న బైక్ యాత్రను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా నేత వీవీ శ్రీనివాసరావు కోరారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్‌ను అమ్మాలని చూడడం తగదన్నారు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రజలే రక్షించుకోవాలన్నారు. ఈ నెల 27న నియోజకవర్గంలోని బైక్‌యాత్ర వస్తుందని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బ్రహ్మాజీ, కాండ్రేగుల రాము, టెక్కలి జగ్గప్పారావులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

మునగపాక:జగనన్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీడీవో మన్మథరావు కోరారు. మునగపాక-1,2 జగనన్న లే-అవుట్‌లను ఆయన హౌసింగ్‌డేలో భాగంగా శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడారు. పట్టాలు పొందిన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. కాలనీల్లో మౌలిక వసతులు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల పట్టాలు అందజేయడంతో పాటు ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం సాయం అందజేస్తుందన్నారు. హౌసింగ్ ఏఈ రాము, సచివాలయ సిబ్బంది ఆయన వెంట పాల్గొన్నారు.

ఇంటింటా ధర్మ ప్రచారం

రాంబిల్లి: కొత్తపట్నం గ్రామంలో శనివారం ఇంటింటా ధర్మ ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు. సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఆధ్యాత్మికత, సనాతన ధర్మంపై సమరసత ప్రతినిధులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అప్పారావు, నూకరాజు పాల్గొన్నారు.

గణపతి మండపం వద్ద అన్న సమారాధన



అన్న సమాధనలో వడ్డన చేస్తున్న పార్టీ నాయకులు

ఎస్.రాయవరం : గ్రామాల్లో వినాయక చవితి పురస్కరించుకుని ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు అన్నారు. మండల కేంద్రంలో పంచాయతీ గణపతి మండపం వద్ద శనివారం భారీ అన్న సమారాధన నిర్వహించారు. భక్తులకు గోవిందరావు, ఎంపీపీ కోన లోవలక్ష్మి, జిల్లా కమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు వడ్డన చేశారు.

వికలాంగుల ఆశ్రమంలో..

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండల కేంద్రంలోని వికలాంగుల ఇంటిగ్రేటెడ్ ఆశ్రమంలో శనివారం విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం, పండ్లు పంపిణీ చేశారు. మండలంలోని భోగాపురానికి చెందిన లాలం కొండడు వర్ధంతిని పురస్కరించుకొని ఈ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వికలాంగ ఆశ్రమ నిర్వాహకులు పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

నక్కపల్లి: ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తిఅన్నారు. శనివారం దేవవరం, కాగిత గ్రామాల్లో జగనన్న ఆరోగ్యసురక్షపై అవగాహనకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడేవారిని గుర్తించి వారి చెంతనే మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఈ ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారు. దాదాపు 20 రోజుల పాటు వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకుంటారన్నారు. గుర్తించిన సమస్యలను గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ద్వారా పరిష్కరిస్తారని తెలిపారు. ప్రత్యేకంగా వైద్యనిపుణుల ద్వారా ఆరోగ్యసమస్యలతో బాధపడేవారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తారన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా జగనన్న ఆరోగ్యసురక్ష పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన నర్సింహమూర్తిని గ్రామానికి చెందిన పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాఘవకుమారి, మాజీ ఎంపీటీసీలు గొర్ల నర్సింహమూర్తి, దండుబలరామరాజు, ఉపసర్పంచ్ వేగేశ్న చంటి, పార్టీ నాయకులు అంగరాజు రామరాజు, జేసీఎస్ కన్వీనర్ వియ్యపు శ్రీను, పంచాయతీ సిబ్బంది, ఏఎన్‌ఎంలు వలంటీర్లు పాల్గొన్నారు.



దేవవరంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న నర్సింహమూర్తి

జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా మేలు

మునగపాక:జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని తిమ్మరాజుపేట సర్పంచ్ భీమిశెట్టి మంగలక్ష్మి తెలిపారు. గ్రామంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేను ఆమె శనివారం పరిశీలించారు. ఈ నెల 30 నుంచి గ్రామాల్లో సురక్ష ద్వారా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తారన్నారు. గ్రామాల్లో ప్రస్తుతం జరుగుతున్న ఆరోగ్య సర్వేకు అనుగుణంగా వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉప సర్పంచ్ కాండ్రేగుల జగన్, పాలకవర్గ సభ్యులు, వైద్య సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.



తిమ్మరాజుపేటలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే చేస్తున్న దృశ్యం

'ప్రభుత్వ స్థలం ఆక్రమణతో నిలిచిన రోడ్డు నిర్మాణం'



బంగారయ్యపేటలో రోడ్డు నిర్మాణం చేపట్టాల్సిన ప్రాంతం



రోడ్డును ఆనుకుని ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన దృశ్యం

నక్కపల్లి: బంగారయ్యపేట గ్రామంలో సుమారు 100 కుటుంబాల వారు నివసించే ప్రాంతానికి ప్రభుత్వం మంజూరు చేసిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవడం వల్ల రోడ్డు నిర్మాణం జరగలేదని తెలిపారు. పాత తుఫాను భవనం పక్క నుంచి రోడ్డు నిర్మాణం చేపట్టడానికి అధికారులు నిర్ణయించారని అయితే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ప్రభుత్వ భూమిని ఆక్రమించి ప్రహరీ గోడ నిర్మించడంతో రోడ్డు నిర్మాణానికి అడ్డంకిగా మారిందన్నారు. దీనివల్ల 100 కుటుంబాల వారికి రాకపోకలకు ఇబ్బంది కలుగుతోందన్నారు. అధికారులు వెంటనే స్పందించి ఆక్రమణలు ఖాళీ చేసి రోడ్డును నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో శ్రీనివాసరావును వివరణ కోరగా విచారణ జరిపిస్తామని తెలిపారు.

రీ సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

ఎస్.రాయవరం : భూ సమస్యలు శాశ్వత పరిష్కారం కల్పిస్తూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి జగనన్న భూరక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ధర్మవరం అగ్రహారం, పెట్టుగోళ్లపల్లి, వేమగిరి గ్రామ రైతులకు భూ హక్కు పత్రాలను అందజేశారు. మండలంలో శాశ్వత భూహక్కు భూరక్ష పథకంలో రీసర్వే వేగవంతంగా చేసిన అధికారులను అభినందించారు. మండలంలో 22 రెవెన్యూ గ్రామాల్లో 5 గ్రామాలు పూర్తి చేసి మూడు గ్రామాల వారికి పత్రాలు అందించడం అభినందనీయమన్నారు. తదుపరి గ్రామాల్లో కూడా పూర్తి పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. రైతులు దశాబ్దాల కాలం నుంచి అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారం కానున్నాయని కొనియాడారు. అనంతరం ధర్మవరం అగ్రహారం గ్రామానికి 615 , పెట్టుగోళ్లపల్లి గ్రామానికి 502 ,వేమగిరి గ్రామానికి 837 మందికి భూ హక్కు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల శాఖ అధ్యక్షులు, వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు, ఎంపీపీ కోన లోవలక్ష్మి, అదనపు వైస్ ఎంపీపీ చోడిపల్లి అప్పన్న, తహసీల్దార్ విజయ్‌కుమార్, వైఎస్సార్ జిల్లా కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, సర్పంచ్‌లు ముప్పిన అబ్బాయిదొర, మల్లే లోవరాజు, పాలపర్తి పాపారావు , మండల సర్వేయర్ శ్రీమూర్తి, డిప్యూటీ తహసీల్దార్ శ్యామ్‌కుమార్ పాల్గొన్నారు.



రైతులకు భూహక్కు పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

ఒంపోలులో పశువులకు ఉచిత గర్భకోశ శిబిరం

మునగపాక : ఒంపోలు గ్రామంలో శనివారం పశువులకు ఉచిత గర్భకోశ శిబిరం నిర్వహించారు. రిలయన్స్ ఫౌండేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన శిబిరాన్ని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బెహరా ప్రసాదరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేలు జాతి పశువులను పెంచడం ద్వారా పాలదిగుబడులు పెరుగుతాయని తద్వారా ఆదాయం సమకూరుతుందన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశు దాణా విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం 45 పశువులకు సంబంధించిన రైతులకు ఖనిజ లవణ మిశ్రమాన్ని అలాగే మందులను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సూరిబాబు, సచివాలయ కన్వీనర్ నరాలశెట్టి సూర్యానారాయణ, వైఎస్సార్‌సీపీ నేత బొద్దపు శ్రీరామమూర్తి, పశువైద్యాధికారి పద్మజ, జగనన్న పాలవెల్లువ నోడల్ అధికారి డాక్టర్ పి.భానుబాబు, డాక్టర్ పృథ్వీ, నియోజకవర్గ స్థాయి వ్యాధి నిర్ధారణ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



రైతులకు మందులు అందజేస్తున్న జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ప్రసాదరావు

ఎన్‌ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ పంపిణీ

యలమంచిలి : విద్యార్థులు ఎన్‌ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్‌ను వినియోగించుకుని, పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలని మండల విద్యాశాఖాధికారి యల్లపు మీనాక్షి ఆకాంక్షించారు. పేటబయ్యవరం గ్రామంలో శనివారం వింగ్స్ ఫౌండేషన్ సౌజన్యంతో అందించిన రూ. 6వేలు విలువ చేసే ఎన్‌ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్స్‌ను 20 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. ఇందులో ఉత్తీర్ణత సాధించడం ద్వారా ఏటా రూ.12వేలు ఉపకారవేతనం పొందుతారన్నారు. పురుషోత్తపురం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కూడా స్టడీ మెటిరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వింగ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎం.ఆనంద్‌ను ప్రధాన కార్యదర్శి జయప్రకాష్‌ను ఎంఈవో అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యు.వరలక్ష్మి, ఉపాధ్యాయులు బొడ్డేడ సత్యనారాయణ, పీలా రవీంద్ర, కె.వీరభద్రరావు, కృష్ణవేణి, ఎస్.శ్రీనుబాబు పాల్గొన్నారు.



వింగ్స్ ఫౌండేషన్ అందించిన స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు పంపిణీ చేస్తున్న ఎంఈవో మీనాక్షి

ఖాజీపాలెంలో పోషకాహార మాసోత్సవాలు

అచ్యుతాపురం(అనకాపల్లి):అచ్యుతాపురం మండలంలోని ఖాజీపాలెంలో శనివారం విజయ వాహిని ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పోషకాహార మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు.పోషణ సఖి ఉషారాణి మాట్లాడుతూ తల్లి పాలలో పోషకాహారం గురించి వివరించారు. అంగన్‌వాడీ కేంద్రానికి విచ్చేసిన మహిళలకు వంటల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రామలక్ష్మి, సాయి చరణ్,హారిక తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్‌లో భవానీ విద్యానికేతన్ విద్యార్థుల ప్రతిభ

అచ్యుతాపుం(అనకాపల్లి): స్థానిక భవానీ విద్యానికేతన్ విద్యార్థులు ఇటీవల నిర్వహించిన స్కూల్ గేమ్స్‌లో ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ రామ్‌కుమార్ తెలిపారు. పాఠశాలకు చెందిన భరద్వాజ్, తేజేస్‌లు జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. బాలుర అండర్ 14 విభాగంలో ప్రథమ బహుమతి, అండర్ 17 విభాగంలో ద్వితీయ బహుమతి లభించిందని తెలిపారు.

నేడు పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం

అచ్యుతాపురం(అనకాపల్లి): హరిపాలెం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రమణమూర్తిరాజు ప్రారంభోత్సవం చేస్తారని అచ్యుతాపురం మండల వైఎస్సార్‌సీపీ మాజీ అధ్యక్షుడు మారిసెట్టి సూర్యనారాయణ తెలిపారు.

ఉక్కు యాత్రకు యువత మద్దతివ్వాలి

అచ్యుతాపురం(అనకాపల్లి): విశాఖ ఉక్కుకు మద్దతుగా విద్యార్థులు,యువత నిలవాలని సీపీఎం నాయకులు ఆర్.రాము కోరారు.అచ్యుతాపురం మండల కేంద్రంలో శనివారం విశాఖ ఉక్కు పరిరక్షణకై చేపడుతున్న బైక్ ర్యాలీకి సంబంధించిన కరపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆర్.రాము మాట్లాడుతూ 950 రోజులుగా విశాఖ ఉక్కు పరిరక్షణకు పోరాటం చేస్తున్నప్పటికీ కేంద్రం స్పందించడం లేదని పేర్కొన్నారు.ఈ నెల 27న ఉక్కు పరిరక్షణ బైక్ యాత్ర అచ్యుతాపురం చేరుకుంటుందని, దీనిని యువత విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వ రంగంలో ఉన్న స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రమణ,మోహన్,వెంకటేష్,ప్రమీల, బాబులు పాల్గొన్నారు.

బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



వైఎస్సార్ బీమా తక్షణ సాయం అందజేస్తున్న సర్పంచ్ చినమ్మలు, వైస్ ఎంపీపీ దేవి

మునగపాక : వైఎస్సార్ బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాగులాపల్లి సర్పంచ్ జామి చినమ్మలు కోరారు. నాగులాపల్లికి చెందిన భీమరశెట్టి ఆదిబాబు శుక్రవారం మృతి చెందారు. సంబంధిత కుటుంబ సభ్యులకు స్థానిక వైస్ ఎంపీపీ చిందాడ దేవితో కలిసి ఆమె శనివారం వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద రూ.10 వేలను అందజేశారు. ఎంపీటీసీ మళ్ల కాశీ సురేష్, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నాయకుడు బొడ్డేడ బుజ్జి.పీఎంసీ చైర్మన్ మళ్ల బాపునాయుడు, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కుటుంబానికి పరామర్శ



మాజీ ఎమ్మెల్యే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

ఎస్.రాయవరం : మూడు దఫాలు ఎమ్మెల్యేగా పని చేసిన మాజీ ఎమ్మెల్యే కాకర నూకరాజు అకాలమరణం బాధాకరమని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. చినగుమ్ములూరు గ్రామంలో శనివారం మాజీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే చిత్రపటానికి పుష్పాలతో అభిషేకించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మైలారు శ్రీనివాసరావు, అద్దేపల్లి నూకునాయుడు , మాజీ జెడ్పీటీసీ కొంకోట నీలేంద్రరావు, కొత్తరేవుపోలవరం సర్పంచ్ లోవరాజు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

రాంబిల్లి: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని దిమిలి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఆర్. వెంకటేష్ సూచించారు. శనివారం ఆయన పలువురు జ్వర పీడితులకు వైద్య సేవలందించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేసారు. జ్వరం, దగ్గు, జలుబు వంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలన్నారు. పీహెచ్‌సీలో 24 గంటల పాటు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

ఆస్పత్రిలో హెటెరో సిబ్బంది శ్రమదానం



ఆస్పత్రిలో పిచ్చిమొక్కల తొలగింపు కార్యక్రమం నిర్వహిస్తున్న హెటెరో సిబ్బంది

నక్కపల్లి: మండల కేంద్రంలో ఉన్న 50 పడకల ఏరియా ఆస్పత్రి ప్రాంగణంలో హెటెరో కంపెనీ వారు పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది, కార్మికులు ఆస్పత్రి ప్రాంగణంలో పిచ్చిమొక్కల తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆస్పత్రి ఆవరణ అంతా శుభ్రం చేశారు. సీఎస్ఆర్ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి శనివారం ఆస్పత్రి ప్రాంగణంతోపాటు, కంపెనీ పరిసర ప్రాంతాల్లో ఉన్న పాఠశాలల్లో ఈ పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహిస్తామని, కంపెనీ సీనియర్ జీఎంలు, రాజారెడ్డి, సుబ్బారెడ్డి, కుల్లాయి రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఏజీఎం మూర్తి, వైద్యుడు ఈశ్వరప్రసాద్, ఆస్పత్రి సిబ్బంది కంపెనీ ఉద్యోగి శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రామాల్లో ముమ్మరంగా ఆరోగ్య సర్వేలు

పాయకరావుపేట : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు గ్రామాల్లో ముమ్మరంగా జరుగుతున్నవి. మండలంలో గల ఆయా గ్రామాల్లో గ్రామ సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది ప్రతీ ఇంటికి వెళ్లి ప్రతిఒక్కరీ ఆరోగ్యం పై సర్వే నిర్వహిస్తున్నారు. గత వారం రోజులుగా ప్రారంభమైన ఈ సర్వే ఈ నెలాఖరు వరకు చేపట్టనున్నారు. అక్టోబరు నెల ప్రారంభం నుండి గ్రామాల్లోనే ఆరోగ్య సమస్యలు వున్నవారికి, గుర్తించిన వారికి పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేయడం జరుగుతుంది. అదే విధంగా ఆరోగ్య సమస్యలు వుండి, వైద్య సేవలు అవసరమైన వారికి మెరుగైన వైద్యంకు పంపించడం జరుగుతుంది. మండలంలో గల ఆయా గ్రామాల్లో పూర్తి స్థాయిలో సిబ్బంది సర్వే నిర్వహిస్తున్నారు.



గ్రామాల్లో ఆరోగ్య సురక్ష సర్వే నిర్వహిస్తున్న సిబ్బంది

పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు

మునగపాక : పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ అనకాపల్లి జిల్లా అధ్యక్షునిగా నియమితులైన ఆడారి స్వామి శనివారం రాత్రి మునగపాకలో బొడ్డేడ ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం కోసం పాటు పడాలని పిలుపునిచ్చారు. లీగల్ సెల్ పరంగా పేదలకు సేవలందించాలన్నారు. కార్యక్రమంలో లీగల్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మళ్ల జగపతి, సహాయ కార్యదర్శి సానబోయిన కిషోర్ పాల్గొన్నారు.

గణపర్తి హైస్కూల్లో విద్యార్థులకు కంటి పరీక్షలు

మునగపాక : ప్రతి విద్యార్థి ఆరోగ్యవంతంగా ఉన్ననాడే చదువుపై దృష్టి సారించగలరని గణపర్తి జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్‌ఎం జయలక్ష్మి అన్నారు. గణపర్తి జిల్లా పరిషత్ హైస్కూల్లో శనివారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ అలాగే చూచుకొండ పీహెచ్‌సీ సంయుక్త నిర్వహణలో జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 234 మంది విద్యార్థులను పరీక్షించగా వారిలో 17 మందికి కళ్ల జోళ్లు అవసరంగా గుర్తించారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా కళ్ల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు.



గణపర్తి హైస్కూల్లో కంటి పరీక్షలు చేస్తున్న దృశ్యం

ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మునగపాక : ప్రతి ఒక్కరూ ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తిమ్మరాజుపేట సర్పంచ్ భీమిశెట్టి మంగలక్ష్మి కోరారు. తిమ్మరాజుపేట సచివాలయంలో జరుగుతున్న ఆదార్ సేవలను ఆమె శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధార్ కార్డులో మార్పులు,చేర్పులు అలాగే కొత్తగా ఆధార్‌కార్డు తీసుకునేందుకు అవసరమయ్యే సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నేత కృష్ణారావు, సచివాలయ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఆధార్ సేవలను పరిశీలిస్తున్న సర్పంచ్ మంగలక్ష్మి

జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక



యలమంచిలిలో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు



జిల్లా స్థాయికి ఎంపికైన కోటవురట్ల జెడ్పీ గరల్స్ హైస్కూల్ బాలికలు



జిల్లాస్థాయి క్రీడాపోటీలకు ఎంపికైన విద్యార్థులు



జిల్లా క్రీడలకు ఎంపికైన గుడివాడ విద్యార్థులు

యలమంచిలి : నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలలో పురుషోత్తపురం విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి శనివారం తెలిపారు. యలమంచిలిలో జరుగుతున్న క్రీడా పోటీల్లో త్రోబాల్‌లో సంతోష్‌కుమార్, బేబి, చంద్రిక, సింధు, ప్రియ, భార్గవరావు, కబడ్డీలో చినబాబు, అథ్లెటిక్స్‌లో వివిధ విభాగాల్లో హైమావతి, సంతోష్‌కుమార్, కన్యాకుమారి, పుష్పకుమారి, చంద్రిక, చినబాబు, లతాదేవి, ఉషోదయ, నరేంద్ర ఎస్.హైమావతి ప్రతిభ కనబరిచారు. వారిని ఉపాధ్యాయులు అభినందించారు.

కోటవురట్ల : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రీడల్లో స్థానిక జెడ్పీ గరల్స్ హైస్కూల్ విద్యార్థినులు ప్రతిభ చూపారు. అండర్ -14, అండర్-17 విభాగాలలో పలు క్రీడల్లో సత్తా చాటి జిల్లా స్థాయిలో ఆడేందుకు అర్హత సాధించారు. అండర్-14 విభాగం కబడ్డీలో బంగారు యామిని, అండర్ -17 విభాగం షటిల్ సింగిల్స్ గంటేడ యశశ్రీ, షటిల్ డబుల్స్ జి.యశశ్రీ, జి.కీర్తి, కబడ్డీ ఉప్పు రజిత, త్రోబాల్ గోరింట్ల జయ, రన్నింగ్ 100, 200 మీటర్లు రాజాన మధు, రన్నింగ్ 800 మీటర్లు కామిరెడ్డి దేవి, బాల్ బ్యాడ్మింటన్ బత్తిన భార్గవి, పినపాత్రుని స్వాతి, డి.నాగలక్ష్మి ఎంపికయ్యారు. హెచ్‌ఎం పి.యేసుదారు, పీడీ ఎం.విజయకుమారి, ఉపాధ్యాయులు బాలికలను అభినందించారు.

మునగపాక : చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మునగపాక జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్‌ఎం ఎం.శ్రీనివాసరావు కోరారు. నియోజకవర్గ స్థాయి క్రీడల్లో రాణించి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను శనివారం ఆయన మునగపాక హైస్కూల్‌లో అభినందించారు. బ్యాడ్మింటన్ అండర్-17 విభాగంలో ఆడారి తేజశ్రీ భవాని, ఆడారి దేవి పావని, అండర్-14 విభాగంలో పెంటకోట లిఖిత, బాలికల ఖోఖో అండర్-14 విభాగంలో హర్షిని,బాలుర కబడ్డీ అండర్-14 విభాగంలో తేజ కిరణ్ ఎంపికయ్యారు.

ఎస్.రాయవరం : మండలంలో గుడివాడ, వమ్మవరం ఉన్నత పాఠశాలల్లో పలువురు విద్యార్థులు స్కూల్ ఫెడరేషన్ గేమ్స్‌లో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్టు ఆయా పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. గుడివాడ ఉన్నత పాఠశాల నుంచి అండర్ 14 విభాగంలో పల్లా దిలీప్ కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్ , త్రోబాల్ ప్రతిభ కనబరచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారని పీడీ రాజు తెలిపారు. అండర్ 17 విభాగంలో టెన్నీకాయిట్ డబుల్స్‌లో సాహితి, పూర్ణిమ జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. వమ్మవరం ఉన్నత పాఠశాలలో అండర్ 14 విభాగంలో బి రమేష్, కుసుమ ప్రసాద్ ఖోఖోలో ప్రతిభ కనబరచగా, అండర్ 17లో దీప్తి, పి. శైలజ, కె. మహాలక్ష్మి ,అండర్ 14లో ఆర్.హేమ వాలీబాల్‌కు ఎంపికయ్యారన్నారు.

బైక్ ర్యాలీని విజయవంతం చేయాలి

రాంబిల్లి: స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా నిర్వహించనున్న బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి దేముడునాయుడు కోరారు. ఈ మేరకు ఆయన రాంబిల్లిలో శనివారం కరపత్రాలు ఆవిష్కరించారు. కార్మికులు, కూలీలు, రైతులు వద్దకు వెళ్లి ఈ నెల 26 నుంచి 29 వరకు నిర్వహించే బైక్ ర్యాలీలో పాల్గొనాలని కోరారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దేముడునాయుడు